క్లుప్తంగా

గత ప్రభుత్వ తప్పిదాలు చేయొద్దు



మాట్లాడుతున్న దేవయ్య

సిరిసిల్లటౌన్: గత బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పిదం కాంగ్రెస్ చేయొద్దని తెలంగాణ మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బొడ్డు దేవయ్య కోరారు. సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో గురువారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు ఎన్నికై ఐదేళ్లపాటు సర్పంచులు గ్రామాల అభివృద్ధికి వ్యయప్రయాసాలకు ఓర్చి పనులు చేయించారన్నారు. ఇప్పటికీ బిల్లులు రాకపోవడంతో ఎందరో ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. బిల్లులు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు మిర్యాల్‌కార్ శ్రీనివాస్, ఏరెడ్డి మల్లారెడ్డి, సంపనూరి మల్లేశంగౌడ్, సుజాత పాల్గొన్నారు.

28 నుంచి మహా చండీయాగం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలో ఈనెల 28 నుంచి 31 వరకు నిర్వహించే 'మహా చండీయాగం' పోస్టర్లను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ గురువారం ఆవిష్కరించారు. వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, పద్మశాలి సంఘం పట్టణాధ్యక్షుడు గోలి వెంకటరమణ, టీఎస్‌పీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గుండ్లపెల్లి పూర్ణచందర్, కాముని వనిత, ఆడెపు భాస్కర్ పాల్గొన్నారు.

పార్కు పనులు పరిశీలన



మున్సిపల్ పార్కును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్, కౌన్సిలర్లు

వేములవాడ: పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో రూ.2కోట్లతో చేపట్టిన పార్కు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లు గోలి మహేశ్ గురువారం పరిశీలించారు. పార్కు పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయన్నారు. ఇప్పటికే మూలవాగు ఒడ్డున పార్కును నిర్మించినట్లు తెలిపారు. మిగతా పనులు పూర్తికాగానే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారుల చేతులమీదుగా పార్కును ప్రారంభిస్తామన్నారు.

వేములవాడ డిపో మేనేజర్ బదిలీ

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ గద్వాల్‌కు బదిలీ అయ్యారు. హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న శ్రీనివాస్ వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.


బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేత

గంభీరావుపేట: మండలకేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే పేద, అనాథ విద్యార్థులను గుర్తించి ఎర్త్ ఫౌండేషన్ అనే సేవా సంస్థ గురువారం బ్యాగులు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నరేశ్, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు దేవరాజు, రాంచంద్రం, మహేశ్ పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న రైతులు

తంగళ్లపల్లి: సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీమేరకు రైతు రుణమాఫీ చేయడంపట్ల కాంగ్రెస్ నాయకుడు మిరాల శ్రీనివాస్ యాదవ్‌తోపాటు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ రైతులు గురువారం గండ్లపోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల బోర్డు ఏర్పాటు చేయండి



కోనరావుపేట: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల బోర్డు తుప్పు పడుతోంది. పాఠశాలకు ఏర్పాటు చేసిన నేమ్ బోర్డు కొన్నినెలల క్రితం తీశారు. అప్పటినుంచి బోర్డును చెత్తలో పడేయడంతో అది తుప్పు పడుతోంది. పాఠశాలకు కూడా బోర్డు లేకపోవడంతో ముఖద్వారం బోసిపోయి కనిపిస్తోంది. ఇప్పటికైనా పాఠశాలకు బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



వీర్నపల్లిలో సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, రైతులు



వేములవాడఅర్బన్: మారుపాక రైతు వేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న రైతులు



గంభీరావుపేట: నర్మాల రైతువేదిక వద్ద పటాకులు కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు

రుణమాఫీపై అన్నదాతల హర్షం

- రైతు వేదికల్లో సంబరాలు
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతుల క్షీరాభిషేకం

వేములవాడఅర్బన్: ప్రభుత్వం రూ.లక్షలోపు రైతులకు రుణమాఫీ చేయడంపై గురువారం వేములవాడ మండలం మారుపాకలోని రైతు వేదికవద్ద రైతులు రుణమాఫీ సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. మండల ప్రత్యేకాధికారి స్వప్న, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, ఎంపీవో శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, ఆగయ్య, తదితరులు ఉన్నారు.

వేములవాడ రూరల్: రైతుల ఖాతాల్లోకి రూ.లక్ష వరకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేయడంతో కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు జరిపారు. మండలంలోని హన్మాజీపేట రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. రూరల్ పార్టీ అధ్యక్షుడు వంకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగువెంకటేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు చెన్నాడి గోవర్ధన్, అనిల్, ప్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేటలో కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, ఏ లూరి రాజయ్య, గౌస్, లింగం, గిరిధర్‌రెడ్డి, శ్రీ నివాస్‌రెడ్డి, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: రుణమాఫీ మండల రైతులు సంబరాలు జరిపారు. తాడూర్ రైతు వేదికలో రైతులు, నాయకులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, పూర్మాణి రాంలింగారెడ్డి, మోర రాజు, తిరుపతి, గడ్డం మధుకర్ (భోటు), రాజలింగం, రైతులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలంలోని నర్మాల రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ఆసక్తిగా విన్నారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. మండల నోడల్ అధికారి మహేశ్వరి, ఎంపీడీవో రాజేందర్, ఏఈవోలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు హమీద్, పాల్గొన్నారు.

బోయినపల్లి: రుణమాఫీపై హర్షం వ్యక్తంచేస్తూ విలాసాగర్, మాన్వాడ గ్రామాల్లో నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీసీఎంఎస్ డైరెక్టర్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మాన్వాడ ప్యాక్స్ చేర్మెన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ రామిడి శ్రీనివాస్, వీరమల్లు, పోలె కొమురయ్య, బుర్ర గోపాల్, దయ్యాల కొమురయ్య, పొన్నం శ్రీనివాస్, నవీన్, నాగుల అనీల్, కాంతారావు, సంపత్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు. కొదురుపాక రైతువేదికలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. రైతువేదికలో తహసీల్దార్ పుష్పలత, ఎంఏవో ప్రణీతతో పాటు కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ విన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీసీఎమ్మెస్ డైరెక్టర్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, సెస్‌డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, జిల్లా బీసీసెల్ అధ్యక్షుడు కూస రవీందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జంగం అంజయ్య, ఏనుగుల కనుకయ్య, మహేశ్ రెడ్డి, బండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



బోయినపల్లి: కొదురుపాక రైతువేదిక వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రుద్రంగి: రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఇందిరాచౌక్‌లో సంబరాలు జరిపారు. కేక్ కట్‌చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, డీసీసీ కార్యదర్శులు చెలుకల తిరుపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రె లింగం, కాంగ్రెస్ నాయకులు ఎర్రం గంగ నర్సయ్య, కొమిరె శంకర్, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలోని మొదటి విడతలో 1295 మంది రైతులకు లక్షలోపు రుణమాఫీ అయినట్లు మండల వ్యవసాయ అధికారి చాడ భూమిరెడ్డి అన్నారు. కొత్త బస్టాండ్ వద్ద రైతులతో కలిసి సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీ పంబాల దేవరాజు, మాజీ సర్పంచ్ దినాకర్, మండల ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, పాల్గొన్నారు.

ముస్తాబాద్: బందనకల్ రైతువేదికలో రుణమాఫీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, గుండెల్లి శ్రీనివాస్, మిర్యాల్‌కార్ శ్రీనివాస్, పెద్దిగారి శ్రీనివాస్, రాజిరెడ్డి, రాంరెడ్డి, నరేశ్, దేవిరెడ్డి, విజయ్‌రెడ్డి, భాను, ప్రశాంత్, బాల్‌రెడ్డి, సిద్ధారెడ్డి, రాజేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: మండలకేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు నిర్వహించారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రామస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నాగంకుమార్, నాయకులు మల్లేశం, సత్తయ్య, ముస్కు మల్లారెడ్డి, బానాల రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అంతటా ముసురు వర్షం

సిరిసిల్ల: జిల్లా అంతటా గురువారం ముసురు వర్షం కురిసింది. రుద్రంగిలో అత్యధికంగా 8.8 మిల్లీ మీటర్ల వర్షం పడగా.. చందుర్తిలో 2.1, వేములవాడ రూరల్‌లో 2.2, బోయినపల్లిలో 1.9, వేములవాడలో 5.7, సిరిసిల్లలో 2.7, కోనరావుపేటలో 6.4, వీర్నపల్లిలో 5.0, ఎల్లారెడ్డిపేటలో 4.2, గంభీరావుపేటలో 0.4, ముస్తాబాద్‌లో 1.0, తంగళ్లపల్లిలో 2.9, ఇల్లంతకుంటలో 1.1 మిల్లీ మీటర్ల వర్షం పడింది.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు ఇన్‌స్పైర్ మానక్ సైన్స్ ఫెయిర్‌కు ఆసక్తిగల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రమేశ్ గురువారం తెలిపారు. ఆగస్టు 3 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చాన్నారు. మరిన్ని వివరాలకు తెలంగాణ ఇన్‌స్పైర్ మానక్ జిల్లా కో ఆర్డినేటర్ అనిల్‌కుమార్‌ను 8247556370 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మొక్కలు నాటేదెలా?

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక నుంచి నర్సింగాపూర్ స్టేజీ వరకు ఫోర్‌లేన్ రోడ్డు నిర్మిస్తున్నారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్లలో ఎర్ర మట్టి బదులు కాంట్రాక్టర్ మొరం పోసినట్లు పలువురు పేర్కొంటున్నారు. డివైడర్ల మధ్యలో పోసిన మొరంలో మొక్కలు ఎలా పెడతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులు స్పందించి మొరం తీసి మొక్కల పెంపకానికి అనువుగా ఎర్ర మట్టి పోయించాలని పలువురు కోరుతున్నారు.



డివైడర్ మధ్యలో పోసిన మొరం

తాజా మాజీల కార్యాచరణ ఖరారు

సిరిసిల్లటౌన్: తాజా మాజీ సర్పంచులు తమకు రావాల్సిన బిల్లుల సాధనపై కార్యాచరణ రూపొందించినట్లు జిల్లా ఫోరం అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ తెలిపారు. సిరిసిల్లలో గురువారం నిర్వహించిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు మీడియాకు వివరించారు. మొదటగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, రాష్ట్ర గవర్నర్‌కు విడతలవారీగా వినతిపత్రాలు అందిస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షురాలు గడప శివజ్యోతి, వెన్నమనేని వంశీకృష్ణారావు, చల్ల నారాయణ, వలకొండ వేణుగోపాల్‌రావు, కోల నర్సయ్య పాల్గొన్నారు.



సమావేశమైన తాజా మాజీ సర్పంచుల ఫోరం ప్రతినిధులు

వాహనం ఢీకొనడంతో విరిగిన విద్యుత్ స్తంభం



బోయినపల్లి: మండలకేంద్రంలోని శివాలయం పరిసరాల్లో గురువారం ఓ వాహనం విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగింది. దీంతో పోస్టు ఆఫీస్, శివాలయం వీధి పరిసరాల్లో సుమారు ఆరుగంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పోస్టాఫీసుకు వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు నెట్ సౌకర్యం తీవ్ర ఇబ్బందిపడ్డారు. సాయంత్రం ఐదు గంటల వరకు సెస్ సిబ్బంది కొత్త స్తంభం వేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కోనరావుపేట: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన తుమ్మల రాము (32) గ్రామంలో ఆటో నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. కొంతకాలంగా పచ్చకామెర్ల వ్యాధితో బాధపడుతున్నాడు. అతడి భార్య లత మహిళా సంఘం సీఏగా పనిచేస్తోంది. కాగా చికిత్స పొందుతూ రాము గురువారం మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు శ్రీహర్ష, వివేక్ ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడుకోవాలి



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కాపాడుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట కళాశాలలో సెర్ఫ్ మహిళలు, నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. కళాశాలలో అడ్మిషన్లు జరగడం లేదన్నారు. ఇంటర్ పూర్తిచేసిన వారిని కళాశాలలో అడ్మిషన్లు ఇప్పించాలన్నారు. బీఏ. బీకాం, బీఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఏడాదికి ఒక్కో విద్యార్థికి రూ.5వేల ఉపకార వేతనం ఉంటుందన్నారు. కళాశాలలో సకల వసతులతో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అందరూ సహకరించాలన్నారు. నాయకులు బాలరాజు, రంజిత్, సతీష్, సురేశ్, లక్ష్మణ్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీ

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ఒడ్డెర కాలనీ ఏరియాలో గురువారం రాత్రి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, రూరల్ సీఐ మొగిలితో కలిసి ఎస్సై డి.సుధాకర్ ఆధ్వర్యంలో నాఖాబందీ నిర్వహించారు. కాలనీలోని ప్రతి ఇంటిని తనిఖీలు చేశారు. అనుమానితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏరియాలోని యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

డిగ్రీ కళాశాల కలేనా ?

- నెరవేరని మాజీ మంత్రి కేటీఆర్ హామీ
- ఉన్నత చదువులకు దూరమవుతున్న పేద విద్యార్థులు
- ఏటా తప్పని ఇబ్బందులు
- మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలని డిమాండ్

మండలకేంద్రంలో ఇంటర్ విద్యార్థులు	
ప్రభుత్వ జూనియర్ కళాశాల :	210
మోడల్ స్కూల్ కళాశాల:	150
రెసిడెన్షియల్ స్కూల్ :	160



ముస్తాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల

ముస్తాబాద్: ఉన్నత విద్య పేద విద్యార్థులకు దూరమవుతోంది. ఇంటర్మీడియెట్‌తోనే సరిపెట్టుకునే విద్యార్థులు ఎంతో మంది ఉన్నారు. గత పాలకులు ముస్తాబాద్‌లో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించినా అది అమలు కాలేదు. దీంతో ఈ ఏడాది కూడా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగులుతోందని పేద విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలకేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని మూడేళ్ల క్రితం వరకు అప్పటి ప్రతిపక్ష నాయకులు ఉద్యమాలు చేశారు. స్పందించిన అప్పటి మంత్రి కేటీఆర్ 2022 జూన్ 24న ముస్తాబాద్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఇప్పటి వరకు అది అమలుకు నోచుకోలేదు.

కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఆశలు..

బీఆర్ఎస్ అధికారం కోల్పోయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో డిగ్రీ కళాశాల అంశం మరోసారి తెరమీదికి వచ్చింది. అప్పుడు కేటీఆర్ డిగ్రీ కళాశాల మంజూరు చేసినట్లు ప్రకటించినా అనుమతులు రాలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తల్లిదండ్రులు ఆశలు పెట్టుకున్నారు. ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్‌స్కూల్, గురుకుల విద్యాలయాల్లో ఏటా 400 మంది విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుంటున్నారు. ఇందులో సగం మంది సిద్దిపేట, హైదరాబాద్‌కు ఉన్నత చదువుల కోసం వెళ్లినా మిగతావారు డిగ్రీ చదవలేకపోతున్నారు. బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లలేక, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు ఉన్నత చదువులు చదవలేకపోతున్నారు. ఏటా 200 మంది అయినా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉంటే చేరేవారని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి చొరవ చూపి కళాశాల మంజూరు చేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇతర పట్టణాలకు..

ముస్తాబాద్ మండలానికి సంబంధించిన విద్యార్థులు మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించి 520 మంది విద్యార్థులు ఏటా చదువుతున్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 250 వరకు ఉంటారు. ఇందులో సగం మంది విద్యార్థులు బీటెక్ కోసం హైదరాబాద్, కరీంనగర్‌కు వెళ్తుంటారు. మరో వంద మంది వరకు సిద్దిపేట, సిరిసిల్ల, గంభీరావుపేట ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు వెళ్తున్నారు. పేద విద్యార్థులు, బాలికలను డిగ్రీ కోసం పంపించడం లేదని తెలుస్తోంది. ముస్తాబాద్‌లోనే డిగ్రీ కళాశాల ఉంటే ఏటా 150 నుంచి 200 మంది విద్యార్థులు చేరే అవకాశం ఉందని తల్లిదండ్రులు తెలుపుతున్నారు.

ఉన్నత చదువులకు అవకాశం



ముస్తాబాద్ మండలకేంద్రంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే బాలికల ఉన్నత చదువులకు ఇబ్బంది ఉండదు. చాలామంది ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దూరప్రాంతాలకు వెళ్లలేకపోతున్నారు. స్థానికంగానే బీఎస్సీ, బీజెడ్సీ, కంప్యూటర్ కోర్సులు ప్రవేశపెడితే విద్యార్థులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలి.

– పల్లి కీర్తిక, బైపీసీ, ముస్తాబాద్

పోస్టు కార్డు ఉద్యమం చేపట్టాం



డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఐదేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నాం. గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మంజూరు చేసినట్లు ప్రకటించారు. కానీ ఎలాంటి ఉత్తర్వులు రాలేదు. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు వినతులు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థులే సీఎంకు పోస్టు కార్డులు పంపుతున్నారు.

– చింతోజు బాలయ్య, ముస్తాబాద్

కళాశాల మంజూరుచేయాలి



పేద విద్యార్థుల ఉన్నత చదువులు చదివేందుకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి. సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డును పంపించాం. డిగ్రీ కళాశాల ఉంటే ఉంటే వందలాది మంది విద్యార్థులకు ఉన్నత చదువులకు ఇబ్బంది ఉండదు. కొందరు దూరం వెళ్లలేక డిగ్రీ చదవడం లేదు. ప్రభుత్వం మండలకేంద్రానికి కళాశాల మంజూరు చేయాలి.

– చుంచు ప్రకాశ్, హెచ్ఈసీ, ముస్తాబాద్

గుంతలమయంగా రోడ్డు



అధ్వానంగా బండలింగంపల్లి రోడ్డు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బండలింగంపల్లికి వెళ్లే రహదారి గుంతలమయంగా తయారైంది. నారాయణపూర్ నుంచి బండలింగంపల్లి వరకు ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డు అధ్వానంగా మారినా అధికారులకు పట్టింపు లేకుండా పోయింది. ఈ రహదారి గుండా సిద్దిపేట, హైదరాబాద్ లాంటి పట్టణాలకు నిత్యం వాహనాలు వెళ్తుంటాయి. గుంతల్లో పడి ప్రమాదాలబారిన పడుతున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మరమత్తు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్: వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో మృతుల కుటుంబాలను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగుల మనోహర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ట్రాక్టర్ ప్రమాదంలో కైర శేఖర్, పాలకుర్తి ప్రశాంత్ ఆత్మహత్య చేసుకోగా బా. దిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సా నుభూతి తెలిపారు. ఇక్కడ గోస్కుల రవి, ఏశ తిరుపతి, తిరుపతి తదితరులున్నారు.

గంభీరావుపేట: బీఆర్ఎస్ మండల మండలశాఖ మాజీ అధ్యక్షుడు కమ్మరి రాజారాం అనారోగ్యంతో ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు ద్యానబోయిన రాజేందర్, ఎడబోయిన రాజు, స్వామి, వెంకటేశ్ పరామర్శించారు.

మొహర్రం వేడుకలు

బోయినపల్లి/ ముస్తాబాద్: బోయినపల్లి మండలకేంద్రంతో పాటు ముస్తాబాద్‌లో ని పలుగ్రామాల్లో మొహర్రం వేడుకలను గురువారం నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య పీరీల ఊరేగింపు చేపట్టారు. దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు.